నేను యింట్లో తీసుకోవడం మొ లలుపె ట్టిన క్రొత్తల్లో-పిల్లల సహజమైన తూహ లంతో బాబు ఒకటి, రెండుసార్లు '' మిటి నాన్నా'' అనడిగాడు. విషయం తె మకూ డదని అప్పట్లో ''దగ్గుమందని'' న్‌స్టం ట్‌గా ఓ అబద్ధం ఆడేసాను.

ఒక తప్పుని కప్పి పుచ్చడం కో మరో తప్పుడు సమాచారం అందించిన లితం ఇది. యస్!

బాబుకి రెండ్రోజులుగా దగ్గుగా వుంది. ఇద్దరమూ వుద్యోగస్తులే కావటంతో తీరిక చిక్కక, ఎలాగో హాస్పటల్‌కి తీసుకువెళ్ళడం నిర్లక్ష్యం చేసాము. ఈరోజు దగ్గు ఏమాత్రమో బాధనిపించి వుంటుంది. అందుకని దగ్గు మందని నేను చెప్పిందే నిజమను కుని..అంతే! అంతకంటే వేరే ఏమీ కాదు.

పెద్దల అడుగుజాడల్లో నడవాలని చూస్తారు పిల్లలు. పెద్దలు తప్పు దోవ పట్టినా తప్పుడుగా గైడ్ చేసినా ఫలితం ఇలానే వుంటుంది. ఈరోజు ఇది పొరపాటుగానే జరిగి వుండవచ్చు! కాని రేపు వూహ తెల్సిన తర్వాత..వయసొచ్చిన తర్వాత...నాకు కర్తవ్యం బోధపడింది.

అల్మెరాలోంచి నీసాని చేతుల్లోనికి తీసు కున్నాను. బాల్కనీలోంచి దూరంగా, రోడ్డు వారగా కనిపిస్తోన్న చెత్తకుండీ దగ్గర పడేలా విసిరేశాను.

-జొన్నకూటి మార్టిన్ ఫిన్‌లె
డోర్.నెం.17-23-30హార్బుపేట,
విజయవాడ-520 016.

రెండ్రూపాయలు

''ఒరేయ్ మూర్తీ! చూడ్డా న్నా మనూళ్లో ఎక్కడా కనిపించని ఈ చక్రకేళీలు ఎక్కడి నుం కి తెప్పించావ్? చాలా రుచిగా ఉన్నాయ్'' అడిగాడు అవ ని.

''గెలకు నూట యాభై రూపా లు చొప్పున కోనసీమ నుండి తెప్పించానుసార్. మా నాన్నగా రి చక్రకేళీలంటే చాలా ఇష్టం. ప్రతిరోజూ రెండుపూట్ల భోజ అయిన తర్వాత తినే వారు. వారికి ఇష్టమయినవి వడ్డించడం కొడుగ్గా నా బాధ్యత కదా సార్ అందుకే ఈ పళ్ళు చార్జీ ఎక్కువయినా కోనసీమ నుండి తెప్పించాను'' అన్నాడు మూ.

''మూర్తీ నిజంగా నువ్వెంత పు ణ్యుడవోయ్. నీలాంటి కొడుకును కన్న మీ నాన్నగారు అదృష్టవంతులు'' అంటూ మూర్తి తండ్రి దినకార్య భోజనం చేస్తు న్నాడు అవధాని. అతని పంక్తిన కూర్చున్న వారందరూ కూడా మూర్తికి తండ్రి అంటే ఎంతిష్టమో? (చూడని కళ్ళతో) చెప్ కుంటున్నారు. తండ్రి పేరు చెప్పి భోజనంలో వడ్డించబడ న్న ఐటమ్స్ సంఖ్య చూసి.

భోజనం కానిచ్చి చేతులు తు డుచు కుంటున్న వాళ్ళ దగ్గరకొచ్చి ''ఇదు గండి సార్! మా నాన్నగారికి చుట్ట ఇష్ట ం. అ చుట్టలు ఇక్కడ ఏర్పాటు చేద్దాం అంటే ఒకరో ఇద్దరో తప్ప అందరు చుట్ట కా రు. కదా? అందుకని వెండివయితే అం దరికీ ఇవ్వొచ్చు అన్న ఆలోచనతో వెండి చు ట్టలు చేయించాను. తలోటి తీస్కోండి'' అ టూ చుట్టలు పంచి పెట్టాడు మూర్తి.

''మూర్తి నిన్ను చూసి నేను చాల గర్వ పడుతున్నాను. నా కొడుకులు నన్ను ఎలా చూసుకునేటట్టయితే ఈ క్షణంలో చ చ్చిపో మన్నా నేను సంతోషంగా చచ్చిపో ను. మళ్ళీ జన్మలోనయిన నీలాంటి కొ డుకు నాకు పుట్టాలి'' అలా అంటున్న ఆ మన రావు కళ్ళు చెమర్చాయి. తనకున్న ఇద్దరు కొడుకులు మూర్తిలాంటి వాళ్ళు నం దుకు బాధగా అనిపించినా చేసేది ఏ లేక చమర్చిన కన్నులు తుడుచుకొని మూ అప్యాయంగా వెన్ను నిమిరి వెండి చుట్ట తీసుకొని ఇంటి వైపు బయలుదేరాడు రామారావు.

భోజనం చేసి వెండి చుట్ట తీసుకు న్న వాళ్ళందరూ మూర్తి గొప్పతనాన్ని పొగుడుతూనే ఉన్నారు. మాసి ఉన్న గది తలు పులోపల తెల్లచీర కట్టుకొని కూర్చున్న వైదేహమ్మ చెవిన పడ్డ మాటలు వాస్తవాన్ని ఆమె కళ్ళ ముం దుకి మరోసారి తీసుకొ చ్చాయి.

''ఒరేయ్ మూర్తి! రెండ్రూపాయలు ఉంటే ఇవ్వరా, రూపాయ సుట్టముక్కలు రూపాయ అరిటిపళ్ళు తెచ్చుకుం టాను. ఎదవది సుట్ట కాల్చకపోతే తిన్న మెతుకులు అరుగుద లకి రాక పొట్టంతా మా నెడ్డ ఉబ్బరంగా ఉంటాదనుకో. అర్థి పండు. తినకపోతే ఎదవది మలబద్ధకం పోదు'' నెత్తిగో క్కుంటూ కొడుకు ముఖం వంక చూసాడు లచ్చుమయ్య.

ఏం టొరా ఎదవ గోల తెల్లారనివ్వవు. ప్రతిరోజు రెండ్రూపాయలు అచ్చునట్టు అడుగుతావు. అన్ని ఎదవల వాళ్లో విన్నీ గ్లాసులోనికి వంపుకుంటూ విసుక్కున్నాడు మూర్తి.

అది కాదురా కడుపు బిర్రుగా ఉంటే ఊపిరాడదురా ఒక సుట్ట ముక్క కాల్చితే కడుపు వెంటనే మెత్తబడిపోద్ది'' అన్నాడు లచ్చుమయ్య.



''తెల్లారి మూడు గంటలయినా విన్నీ సరిగ్గా కడుపులోకి ఎల్లకపోతే కీకారం ఒచ్చేత్తుంటే నీ రెండ్రూపాయల గలేంట్రా? ఆ రెండ్రూపాయలు నీకిచ్చేబదులు నా పెళ్ళానికి మూర పువ్వులు తెచ్చుకోవచ్చు'' విసుక్కుంటూ రెండు ముక్కలవ్వ డానికి సిద్ధంగా ఉన్న రెండ్రూపాయల నోటుని తండ్రి లచ్చు మయ్య మీదకి విసిరాడు మూర్తి.

లచ్చుమయ్య మనసు చివుక్కుమంది. చిరుగుతున్న ఆ నోటుని భద్రంగా తీసి మూర్తి చేతికిస్తూ-''ఒరేయ్ మూర్తీ! తెల్లారకుండానే మందు గ్లాసు ముందు పెట్టుకు కూర్చునే నువ్వు నాకున్న చుట్ట అరటిపండు అలవాట్లు చెడ్డవని చెపుతు న్నావంటే నిజంగా నువ్వు ఎంత సంస్కారవంతంగా ఎదిగావో తెలుస్తుంది.

పిల్లలు లేకపోతే ఎన్ని రకాల నరకాలు అనుభవించవలసి వస్తుందేనన్న భయంతో నిన్ను కన్నాంరా. నిన్ను పెంచడం నాస్తోమతుకి ఎక్కువే అయినా ఎన్నో రకాల కోర్కెలు వదులు కుని నిన్ను పెంచాం. కన్నవారివి చిన్ని కోర్కెలు తీర్చలేని తన యుల్ని కన్నందుకు వారిని సంస్కారహీనులుగా తయారుచేసి నందుకు నాలాంటి తండ్రులకు శాస్తి కావలసిందేరా! నాలాంటి పేదింటి వాళ్ళు పిల్లల్ని పెంచడానికి, ఎన్నో అవ రాలు, సరదాలు, సుఖాలు, వదులుకోవాలి. పెంచినా వాళ్ళు అవసాన కాలంలో ఆదుకుంటారన్నమాట వట్టిది. నా రెండ్రు పాయల కర్చే నీకు ఎక్కువనిపిస్తే ఈరోజు నుంచి చుట్ట కాల్చను. అరటిపళ్ళు తినను'' అంటూ అక్కడి నుండి వెళ్ళి పోయాడు లచ్చుమయ్య.

ఎన్నాళ్ళ నుండో ఉన్న అలవాటు ఒక్కసా రిగా వదులుకునేసరికి లచ్చుమయ్యకి ఆరోగ్యం తేడా చేసి మంచం పట్టి చాలా కొద్ది రోజుల్లోనే కన్నుమూసాడు. రెండ్రూపాయలు తండ్రికివ్వడానికి విసుక్కున్న మూర్తి పేరు కోసం వేలు ఖర్చుపెట్టి తండ్రి దినకార్యాలు జరిపించి వెండి చుట్టలు పంచాడు.

మూర్తిలాంటి మేడిపళ్ళను కన్న తల్లిదం డ్రులకు దొరికిన అవమానాలు ఎన్నో? తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఖర్చుపె ట్టడానికి ఏడ్చేపేళ్ళు వాళ్ళు చనిపోయిన తర్వాత గోదానాలు, భూదానాలు, స్వర్ణదా నాలు చేసి పదిమందిలోను గొప్పనిపించు కుంటారు. పట్టెడు అన్నం పెట్టని కొడుకు పదిమందిలోను వేలుఖర్చుపెట్టి పరపతి పెంచుకోవడం చూస్తున్న తల్లిదండ్రుల ఆత్మలు పైలోకాల్లో ఏడ్వలేక నవ్వుతుం టాయ్.

బుగ్గలపై జారుతున్న కన్నీటిని తుడుచు కుంటూ భర్త వుంటేనే నానా కష్టాలు పడే తను అతను లేకుండా కొడుకు కోడలు దగ్గర ఇంకెన్ని కష్టాలు ఎదుర్కో వాలో అనుకుంటూ తనుకూడా భర్త దగ్గరకు వెళ్ళిపోతే సుఖ పడుదును అనుకుంది వైదేహమ్మ.

-ఉణ్ణవ కనకదుర్గ,
డోర్.నెం.7-40-6ఎ, కర్రినత్యవతినగర్,
తాడేపల్లిగూడెం-534101.